www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 167 | ఆదివారం | 12, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# శోభాయమానంగా యాత్ర

- హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బండ్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



**హైదరాబాద్,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.



# నిలిచిన లావాదేవీలు!

- డిజిటల్ పేమెంట్స్‌కు అంతరాయం
- వినియోగదారుల గగ్గోలు
- సోషల్ మీడియాలో పోస్టులు
- సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు

**హైదరాబాద్,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** డిజిటల్ పేమెంట్ సర్వీసులకు అంతరయాం ఏర్పడింది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ మొరాయించిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హౌటళ్ల వద్ద.. యూపీఐ పేమెంట్స్ నిలిచి పోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా.. ఎర్రర్ అని లేదా పెండింగ్ అని చూపించాయి. దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వచ్చినట్లు- సోషల్ మీడియా యూజర్ల ద్వారా తెలిసింది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు- తెలుస్తోంది.

మిగతా 2లో..

# అత్యంత నిరుపేదలు.. అర్హులకే ఇళ్లు కేటాయించాలి..

- ఇందిరమ్మ కమిటీల అనుమతితోనే లబ్ధిదారుల ఎంపిక
- అర్హుల జాబితాను మండల అధికారుల బృందం తనిఖీ చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు.

మిగతా 2లో..



# వనజీవి ఇక లేరు..

**మొక్కలే శ్వాసగా... మొక్కలే ఆశగా జీవించిన వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి**

- కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు
- ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యం చాటారు
- వృక్షోరక్షతి రక్షితః నినాదంతో జీవించారు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు
- వనజీవి రామయ్య మృతికి కెసిఆర్, భట్టి, పొంగులేటి సంతాపం

**ఖమ్మం,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా.. మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి

మిగతా 2లో..



# 14న భూ భారతి ప్రారంభోత్సవం

- పైలెట్ ప్రాజెక్ట్‌గా మూడు మండలాలు
- ప్రతి మండలంలో అవగాహన సదస్సులు
- ప్రజల సలహాలు, సూచనలతో పోర్టల్ బలోపేతం..
- ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు

మిగతా 2లో..

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టులో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని

మిగతా 2లో..




# బెంగాల్లో వక్ఫ్ చట్టం అమలు కాదు

- నిరసనల నేపథ్యంలో సిఎం మమత వెల్లడి
- అల్లర్లను అణచడంలో మమత విఫలమయ్యిందన్న బిజెపి

**కోల్‌కతా,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక

మిగతా 2లో..

# విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు



**హైదరాబాద్,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారా హిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయ శాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్ర కిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్ మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి

మిగతా 2లో..

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు..?

- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు

మిగతా 2లో..



# అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

- బంగారం ధరలకు భారీగా రెక్కలు
- ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి.

మిగతా 2లో..

# అత్యంత నిరుపేదలు.. అర్హులకే ఇళ్లు కేటాయించాలి..

మొదటి పేజీ తరువాయి..

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు.

లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన లావాదేవీలు!

(మొదటి పేజీ తరువాయి)

పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత .. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ప÷-లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

# 14న భూ భారతి ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వెబ్ సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పరం కాకుండా
# 400 ఎకరాలు కాపాడాం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీ-ఆర్ నోటికొచ్చినట్లు-గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు- కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ-జీఐఐసీలో పడ్డాయని వివరించారు.

ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ-ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

## విజయశాంతి దంపతులకు
# బెదిరింపులు

(మొదటి పేజీ తరువాయి)

మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు.

మిమ్మల్ని ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది.

శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి.

బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుం దని చెప్పారు. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ-వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు-న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు-బడుల్లో ఒక-టైన గోల్డ్ ఈటీ-ఎఫ్ ద్వారా పెట్టు-బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# బిఆర్‌ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు..?

(మొదటి పేజీ తరువాయి)

చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

## బెంగాల్లో వక్ఫ్ చట్టం
# అమలు కాదు

(మొదటి పేజీ తరువాయి)

నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి.

మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది; రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు- చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. '

ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.

ఈ నేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరమయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.

# వనజీవి ఇక లేరు..



(మొదటి పేజీ తరువాయి)

చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. వనజీవి రామయ్య మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.




## తెలంగాణలో మహిళలకు
# ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం హైటెక్స్‌లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న "ఫుడ్ ఏ ఫెయిర్" రెండో ఎడిషన్ బ్రోచర్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆహార ఉత్పత్తిదారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటీ, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు.


ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7150 ఎకరాల్లో 14 స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ ఉన్నాయని, రాబోయే రోజుల్లో టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో 6,800కు పైగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయని, కొత్తగా ఏర్పాటు చేసే ఔత్సాహికులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, "ఫుడ్ ఏ ఫెయిర్" నిర్వాహకులు శ్రీకాంత్, టీజీ శ్రీకాంత్, విశాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఉగ్రదాడులు
# జరిగే ప్రమాదం

### రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక

**న్యూఢిల్లీ,ఏప్రిల్12(వార్త వేదిక సూర్య):** దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్,



ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు-గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ- టె-ర్రరిజం స్క్వాడ్ (ఏటీ-ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఎల్ బి నగర్, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య): ఎల్ బి నగర్ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరియు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఈవో, నాయకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



సికింద్రాబాద్ ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య): సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ అయ్యప్ప స్వామి టెంపుల్ భజరంగ్ సేన సూర్య అద్వరయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు

## ఘనంగా వీర హనుమాన్ జన్మదినోత్సవం

మెదక్,12 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య) :
పెద్ద శంకరంపేట మండలంలో శనివారం నాడు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తిరుమలాపూర్ హనుమాన్ దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు.హనుమాన్ జన్మదిన సందర్భంగా ఆలయ అర్చకుడు



రంగనాథ్ శర్మ హనుమాన్ సేవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వామివారికి హనుమాన్ చాలీసా పారాయణం వంటి పూజలు నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా స్థానిక రామ్ మందిర్ నుండి తిరుమలాపూర్ శివారులో ఉన్న హనుమాన్ మందిరం వరకు భారీ బైక్ ర్యాలీతో పెద్దశంపేట పురవీధుల గుండా శోభయాత్రతో హనుమాన్ మందిరం కు చేరుకొని శ్రీ రామ జయ రామ జయ జయ రామ, హనుమాన్ చాలీసా పారాయణం గావించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ,యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పద్మశ్రీ వనజీ రామయ్య మృతికి బీసీ సంక్షేమ సంఘం ప్రగాఢ సంతాపం

సికింద్రాబాద్ ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):
పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మృతిచెందడం చాలా బాధాకరమని అతని కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని బీసీ సంక్షేమ సంఘం ద్వారా తెలియజేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఉదయాన్నే లేవగానే ఒక చెడు వార్త వినాల్సి రావడం చాలా బాధాకరమని అన్నారు.కోటికి పైగా మొక్కలు నాటి రామయ్య సరికొత్త చరిత్ర సృష్టించారు.రామయ్య మరణంతో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు..



## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్ ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య): బౌద్ధనగర్ డివిజన్ ఎల్ ఎన్ నగర్ , అశోక్ నగర్ పలు ప్రాంతాల్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హనుమాన్ జయంతి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క హనుమాన్ ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, సుధాకర్, నరేష్, రుషి, బాలరాజు, చిట్టి, రాజేష్, నవీన్, రుషి, శివ, సాయి, తదితరులున్నారు



# మహేశ్వరంలో వీర హనుమాన్ విజయోత్సవ బైక్ ర్యాలీ

మహేశ్వరం (వార్త వేదిక సూర్య):
బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయోత్సవర బైక్ ర్యాలీ అమీర్పేట్ గ్రామం నుండి ఒక యాత్ర మరియు సుభాష్ పూర్ గ్రామం నుండి ఒక యాత్ర ప్రారంభించి మనసాన్పల్లి ఎక్స్ రోడ్లో రెండు యాత్రలతో కలిపి మహేశ్వరం శివగంగ రాజధాని రాజేశ్వరి దేవాలయం వరకి భారీ ఎత్తున 2000 రైతులతో ఇంచుమించు 5000 మంది జై శ్రీరామ్ జై హనుమాన్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఒక పండగ వాతావరణంతో ఈ యొక్క బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అలాగే తుక్కుగూడ మున్సిపాలిటీ నుండి కూడా ఒక యాత్ర మహేశ్వరం వరకి కొనసాగింది.

ఈ యాత్ర అన్ని కలిపి మహేశ్వరం శివగంగా రాజరాజేశ్వరి దేవాలయం దగ్గర కలుసుకొని ముగింపు సభ అక్కడ కొనసాగించడం జరిగింది ఈ యొక్క ముగింపు సభలో ముఖ్య వక్తగా శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ, విచ్చేశారు వారు సందేశం ఇస్తూ హిందూ సనాతన ధర్మంపై కొనసాగుతున్న దాడులను అక్రమాలను అరికట్టాలని అలాగే మన హిందూ అమ్మాయిలపైన లవ్ జియాద్ జరుగుతున్నాయి అలాంటి వాటిని మనము గమనిస్తూ మన అమ్మాయిలను మన హిందూ సంపదను మన దేవాలయాలను రక్షించుకొని ప్రతి ఒక్క యువకుడు కూడా దేశభక్తులుగా సనాతన ధర్మ రక్షకుడిగా ఉండాలని చెప్పి వారు



తెలియజేయడం జరిగింది.

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ ఇద్దరు ఆధ్వర్యంలో ఇంకా ముందు ముందు జరగబోయే కార్యక్రమాల్లో ఇంకా అధిక సంఖ్యలో ఉండాలని తెలియజేశారు. అలాగే యువత మత్తు బారిన పడి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను మరుస్తున్నారని వారు తెలియజేశారు ప్రతి ఒక్కరు కూడా దేశభక్తుడు కావాలని సనాతన ధర్మాన్ని రక్షించే ఒక జవానుల ఉండాలని వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మరియు మహేశ్వరం మండలంలోని హిందూ సంఘాల నాయకులు మరియు వివిధ క్షేత్రాల నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులు మరియు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్



నాయకులు మరియు ప్రాంత సహకార దర్శి చింతల వెంకన్న, విభాగ్ సహకార దర్శి బూర్గు రమణ, జిల్లా అధ్యక్షులు సౌకుంట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మండల రాజు, జిల్లా సంయోజక్ ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ, జిల్లా సాహసంజక్ గంగపుర శివకుమార్, మండల ఈశ్వర్, ప్రచార ప్రముక్ బండి రమేష్, అమీర్పేట్ ప్రఖండ అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు ధూళ్ళ శ్రీనివాస్, కార్యదర్శి పిల్లి రాఘవేందర్, సత్సంగ్ ప్రముక్ శ్రీశైలం, సంయోజక్ ముఖేష్, మహేశ్వరం కండఅధ్యక్షులు రాజేష్, కార్యదర్శి వెంకట్ నివాస్, సంయుజక్ విక్రమ్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సహకార దర్శి ప్రవీణ్, మరియు మండలాల అధికారులు గ్రామ కమిటీలు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీలో శోభాయమానంగా హనుమాన్ జయంతి

**ఆధ్యాత్మికత, సాంస్కృతికత కలబోతతో భక్తుల మనసులు లీనం**

**సేవా భారతి విద్యార్థులచే హనుమాన్ చాలీసా పారాయణం**

**సాంస్కృతిక కార్యక్రమంలో నృత్యం ప్రదర్శన**

మైలార్దేవ్పల్లి,(వార్త వేదిక సూర్య):
రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో శ్రీ అభయాంజనేయ దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామున ప్రారంభమైన ఈ కార్యక్రమాలు భక్తితో నిండి, నలుమూలలా ఆధ్యాత్మిక శబ్దాలు మార్మోగాయి. ఉదయం శ్రీ హనుమాన్కు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించగా, అనంతరం "స్వామివారి కృప అందరిపైనా ఉండాలని మనసారా ప్రార్థించారు," సాయంత్రం 6 గంటలకు సేవా భారతి విద్యార్థుల హనుమాన్ చాలీసా పారాయణంతో వేదిక భక్తి వాతావరణంతో మార్మోగింది. ఆపై చిన్నారులు, యువతీ యువకులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. "ప్రతి ఒక్కరు కుటుంబసభ్యులతో కలిసి రావడం విశేషం. ఇది



మానవీయ విలువలు బోధించే వేదికగా మారింది," అని ఆలయ కమిటీ ప్రతినిధులు అన్నారు. రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు జరిగిన భక్తి గీతాల భజనలో భక్తులు అనురాగంతో పాల్గొన్నారు. "ఆ భజన సమయంలో ఎలాంటి శబ్దమూ వినిపించలేదు, భక్తితో మౌనం నిండిపోయిన ఈ క్షణాలు చిరకాలం గుర్తుండిపోతాయి," అని కాలనీ వాసులు అనుభవాన్ని



పంచుకున్నారు. ఈ వేడుకలో దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు విశేషంగా పాల్గొన్నారు. "ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని కమిటీ తెలిపింది.

# వైభవంగా మార్కండేయ నగర్‌లో వీర హనుమాన్ జయంతి వేడుకలు

**పల్లకీ సేవతో భక్తిశ్రద్ధల ఊరేగింపు**

**అన్నదానంతో సేవా కార్యక్రమాలు**

మైలర్దేవ్పల్లి, 12 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో మార్కండేయ నగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో వీర హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.

ఉత్సవం సందర్భంగా ఉదయం దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు, విశిష్ట పూజలు నిర్వహించగా, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం 6 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమం ప్రారంభమై, జై హనుమాన్ – జై శ్రీరాం నినాదాలతో భక్తులు ఉత్సాహంగా



పాల్గొన్నారు. భజనలతో మారుమోగిన కాలనీ వీధులలో పల్లకీ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. పల్లకీ ఊరేగింపులో యూత్ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రజలంతా భక్తిసాన్నిధ్యంలో పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,



"ప్రతి ఏడాది హనుమాన్ జయంతిని ప్రత్యేకంగా నిర్వహిస్తూ, భక్తులకు ఆధ్యాత్మికతను పంచుతున్నాం. భక్తుల సహకారంతో ఈ సంవత్సరం వేడుకలు మరింత వైభవంగా జరిగాయి," అని తెలిపారు.వేడుకల్లో పాల్గొన్న భక్తులు, పూజా కార్యక్రమాల అనంతరంగా అన్నదానంలో పాల్గొంటూ మానసిక ప్రశాంతతను పొందారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ - రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

పెద్దశంకరంపేట, 12 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య) :
శంకరంపేట మండలంలో రామోజీపల్లి గ్రామలలో నిర్వహించిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం లో డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ఇంచార్జి రాలు ధనలక్ష్మి మాజీ ఎంపీపీ రమేష్ రాథోడ్ యూత్ అధ్యక్షులు శివ రాథోడ్ జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు భవాని మాజీ ఎంపీపీ రాజు మండల సీనియర్ మండల్ అధ్యక్షులు రాయిని మధు సుధన్ నాయకులు, నార గౌడ్ గారు, సంతు శేట్ విట్టల్ సంగమేశ్వర్ శేట్ పెర్మల్ గౌడ్ కుంట్ల రాములు అనంతరావు శ్రీశైలం మండల్ యూత్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి,జిల్లా యూత్ సెక్రటరీ శంకర్ చెందర్ అశోక్ అనంతరావు రవీందర్ పటేల్ నర్సింహా చారి మాడశేట్ పల్లి సాయిలు సంగయ్య %అంబఅ% అధ్యక్షులు వెంకట్ గౌడ్ జైపాల్ గౌడ్ శ్రీనివాస్ రాజు గౌడ్ సుదర్శన్ ప్రకాష్ నరేష్ సంగమేష్ అనంతరావు మరియు ఆయా గ్రామల ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామీక నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నటువంటి బిజెపి పార్టీ విధానాలను ఎండగట్టారు. నిండు పార్లమెంటు సభలో కేంద్ర హెూం మంత్రివర్యులు అమిత్ షా గారు బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవహేళన చేస్తూ మాట్లాడారు,ఈ దేశపు రాజ్యాంగాన్ని మార్చాలని పదేపదే ప్రయత్నిస్తున్నటు వంటి బిజెపి,ఆర్ఎస్ఎస్ విధానాలని ప్రజలకు తెలియజేయలని అన్నారు.బాపుజీ అహింసా,సత్య మార్గాన్ని ప్రబోధించారు వారి సిద్ధాంతాన్నీ తెలియజేయాలి అని అన్నారు.వారితో పాటు రామోజీపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# స్వదేశీ భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ టి.సురేందర్‌కు సన్మానం గర్వంగా ఉంది

- కళావతి, సీనియర్ ఉపాధ్యాయురాలు

హైదరాబాద్, ఏప్రిల్ 12, (వార్త వేదిక సూర్య:):
ప్రముఖ స్వచ్ఛంద సేవకులు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ ఉత్తర ప్రదేశ్ అయోధ్య సంస్థాన్ ఇండియా వారు అయోధ్యలో నిర్మించిన అంతర్జాతీయ సదస్సులో స్వదేశీ భూషణ్ అవార్డును పద్మశ్రీ డాక్టర్ శ్యామ్ బిహారి అగర్వాల్, స్వదేశీ సంస్థాన్ ఇండియా సాగర్ ప్రజాపతి కరకమలములచే స్వీకరించిన సందర్భంగా నేటి తరానికి ఆదర్శం భవిష్యత్ తరాలకు ఉపయోగకరం సమాజ హితం కోసం చేస్తున్న వారి సేవలు చిరస్మరణీయం సేవకు సంపద కొలమానం కాదు అంటూ నిరూపిస్తూ నిరంతరం సమాజ సేవలో ముందుండే ఆయన కృషి అభినందనీయం అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు పురస్కారాలు అందుకున్న తనూ సేవలను విస్తృతం చేస్తూ భగవంతుడి కృపా కటాక్షాలతో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనపై పూల వర్షం కురిపిస్తూ ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు







ఆయనకు ఆయన స్నేహితులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ప్రముఖులు విద్యావేత్తలు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయుచున్నారు. అందులో భాగంగానే విక్టోరియా మెమోరియల్ హెూమ్ స్కూల్లో జరిగిన జల సంరక్షణ కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి పూల గుచ్ఛము అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియ జేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిని కాపాడుకుందాం అంటూ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ను స్థాపించి అనేక అంశాలపై నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.యం.హెూం స్కూల్ ప్రిన్సిపల్ భాస్కర శ్రీనివాస్ జలమండలి జనరల్ మేనేజర్ డి బలరామరాజు, వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయురాలు కళావతి, మాధురి, నర్సింగ్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, ప్రముఖ వాస్తు నిపుణులు మాజీ ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ కృష్ణాది శేషు, టిటిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గూడూరు హరినాథ్, డాక్టర్ బట్టు వెంకన్న, రామచంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

మైలర్దేవ్పల్లి, 12 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):
మైలార్దేవ్పల్లి: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మైలార్దేవ్పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో డివిజన్లోని వివిధ కాలనీల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కాలనీలలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పద్మశాలి పురంలో ఏర్పాటు చేసిన



అన్నదాన కార్యక్రమంలో ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు. స్వయంగా భక్తులకు అన్నం వడ్డించి, ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, "హనుమాన్ జయంతి పర్వదినాన ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించాను.

ప్రతి ఒక్కరూ శాంతి సౌఖ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, అక్యం రఘు, అరుణ్ ముదిరాజ్, క్రాంతి, ఈశ్వర్, వెంకటేష్, పొన్న యాదయ్య, ప్రవీణ్, కె. కిరణ్, కె. జగన్, డి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## - వేముల బిక్షం సిపిఎం మండల కార్యదర్శి

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పరిధిలో కూరెళ్ళ సిపిఎం గ్రామ శాఖఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షంగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ శుంకం పేరట పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు అంతర్జాతీయంగా చమరు ధరలు తగిన దేశంలో పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలు గంజి నీళ్లుకాచుకొని బ్రత కె పరిస్థితులు లేరని అన్నారు బిజెపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 11 సంవత్సరాల లో వంట గ్యాస్ ధర 130% 51 శాతం పెట్రోల్ 74% డీజిల్ ధర పెరిగిందన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను ఇష్టాసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతున్నారు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలలో పెంచడం వలన పేదలు, మధ్యతరగతి ప్రజలు పైన అధిక భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ గతంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి



ఉజ్వల యోజనలో ఇచ్చిన గ్యాస్ ధరల పెంపు జరగలేదని కానీ ఈసారి కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల వినియోగదారులను సైతం గ్యాస్ ధర పెంచిందని దీనివల్ల సమాజంలో అట్టడుగున ఉన్న పేదలు ఎస్సీ ఎస్టీ, బీసీలపై చాలా ప్రభావం చూపుతుందని పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడం వలన ప్రత్యక్షంగా నిత్యాస సరుకులు ధరలు పెరిగి అన్నారు కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య మద్రిపల్లిమల్లయ్య పొన్నం రాజమల్లు మారుపాక సత్త య భాష బోయిన నరసయ్య బూరుగు బాసయ్య కూరెళ్ళ పాపయ్య కూరెళ్ల నరసయ్య కూరెళ్ళ నాగయ్య తుమ్మలగూడెం గీత కూరెళ్ళ మారమ్మ నార్కెట్పల్లిలక్ష్మి కూరెల సున్నిత పొన్నం అండాలు తదితరులు పాల్గొన్నారు.




# వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు

## వనజీవి రామాయ్యకు ఘన నివాళులర్పించిన పర్యావరణ ప్రేమికులు

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 12, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఖమ్మం లో మరణించిన ప్రకృతి ప్రేమికులు పద్మశ్రీ వనజీవి రామయ్య చిత్ర పటానికి పర్యావరణ ప్రేమికులు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవితం లో కోటికి పైగా మొక్కలు నాటి

పచ్చదనానికి నిలువెత్తు రూపం అయినా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మరణం బాధాకరం అని భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన, తాపత్రయం పల్లెలు, పట్టణాలు, రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాము అని అన్నారు. ఈ



కార్యక్రమం లో పర్యావరణ ప్రకృతి ప్రేమికులు నల్ల చంద్ర స్వామి మాదిగ, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నగేష్,కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి, పైళ్ల పద్మా రెడ్డి, శ్రీధర్, కసరబోయిన సత్తయ్య, బత్తిని నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మరియు బొడ్రాయి, గ్రామ దేవతల బోనాలు ఆహ్వానం

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 12, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తేది 12.04.2025 శనివారం ఆత్మకూరు (ఎం) ఆత్మకూరు పట్టణ కేంద్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు, బొడ్రాయి గ్రామ దేవతల బోనాలు తేదీల ప్రకటన పై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్ అధ్యక్షతన గ్రామ పెద్దలు అఖిల పక్ష నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా,పూజారి పానుగంటి బాల గంగాధర్ పంతులు కింది తేదీలు ప్రకటించడం జరిగింది. 30.04.2025 బుధవారం రాత్రి 07:15 గంటలకు శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రారంభ పూజలు విఘ్నేశ్వర స్వామి పూజా , రక్షా బంధనం తేది 01.05.2025 గురువారం రోజు ఉదయం 08:15 గం.లకు విఘ్నేశ్వర పూజ రక్షాబంధనం స్వస్తి వాచనము అభిషేకములు అంకురారోహణము బలిహరణము హోమము మంత్రపుష్పము హారతి.

ఉదయం 11:15 ని"లకు గరుడ బలి ధ్వజారోహణము.



రాత్రి 08:15 గం.లకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం 02.05.2025 శుక్రవారం రోజున ఉదయం 09:15 ని"లకు బలిహారణం హోమం.

రాత్రి 08:15 ని"లకు రథ హోమము దిష్టి కుంభములు రాత్రి 09:15 గం.లకు రథోత్సవం స్వామివారి ఊరేగింపు

03.05.2025 శని వారం రోజున ఉదయం 06:05 ని"లకు, హోమము పూర్ణాహుతి హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ దోపోత్సవము. ఉదయం 8:30 ని"లకు బొడ్రాయి కి అభిషేకములు,

ఉదయం 10:00 గంటల నుండి ఆడపడుచులచే బొడ్రాయి కి జలభిషేకం చేయబడుట.

అనంతరం మారెమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, కట్ట మైసమ్మ, దేవతలకు ఎవరి వీలును బట్టి ఎవరి అంతట వారు బోనాలు సమర్పించుకోగలరు.

తేదీ 04-05-2025 ఆదివారం రోజున, బొడ్రాయి, ఎల్లమ్మ, సాగుబాయి మైసమ్మ, దేవతలకు ఎవరి వీలును బట్టి ఎవరి అంతట వారు బోనాలు సమర్పించుకోగలరు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాలక మండలి సభ్యులు, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ మంత్రులకు పాలాభిషేకం చేసిన

# పుట్టపాక పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు

**సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 12(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తేది: 10/04/2025 రోజున ప్రభుత్వానికి సమర్పించిన వినతి పత్రం స్వీకరించి, ఈరోజు నేతన్న పొదుపు పథకం లో భాగంగా అనుబంధ చేనేత కళాకారునికి 600/- రూపాయలు బదులుగా, 800/- రూపాయలు పొదుపు చేసుకునేందుకు అవకాశం ఇచ్చి, తేది:11/04/2025 న జీవో విడుదల చేసినందుకు , అతి త్వరలో చేనేత రుణ విముక్తి కల్పించబోతున్న తెలంగాణ రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. పుట్టపాక పద్మశాలి సంఘం ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు ఏ. రేవంత్ రెడ్డికి, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, ఉమ్మడి జిల్లామంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మరియు వెన్నంటి ఉండి ముందుకు నడిపిస్తున్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి కి, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ చిక్క వెంకటేశ్వర్లు కు ధన్యవాదాలు తెలియజేస్తూ, జిల్లా ఉపాధ్యక్షులు సామల భాస్కర్ ఆధ్వర్యంలో పుట్టపాక పద్మశాలి సంఘం స్థలం వద్ద పద్మశాలి సంఘం పుట్టపాక అధ్యక్షులు గజం హనుమంతు అధ్యక్షతన మరియు కార్యవర్గం, పద్మశాలి కుల బాంధవులతో కలిసి పాలాభిషేకం చేశారు.

### తీర్మానాలు

1. అసంపూర్తిగా ఉన్న పుట్టపాక పద్మశాలి సంఘం భవనం నకు మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులచే పుట్టపాక సంఘ భవనం పూర్తి చేయుట.
2. చేనేత కళాకారులకు ఎల్లవేళలా పని కల్పిస్తూ, మార్కెటింగ్ సౌకర్యం ఉండే విధంగా దేవుని కృప ఉండాలని శ్రీ రామ కోటి గీతా యజ్ఞం మే నెలలో చేయుటకు తీర్మానం చేయడం జరిగినది.



3. చేనేత వృత్తిని కాపాడుకొనుటకు, పుట్టపాక గ్రామాన్ని పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయుటకు పద్మశాలి సంఘం భవనం వద్ద ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మగ్గం నేస్తున్న విగ్రహం ఏర్పాటు చేయుటకు తీర్మానం చేయడం జరిగినది.
4. అభయ హస్తంలో భాగంగా జియో టాగ్ ఉన్న చేనేత కళాకారుల వెరిఫికేషన్ అనంతరం పెండింగ్లో ఉన్న వారందరికీ నేతన్న పొదుపు పథకం వర్తించేలా చేయడం.
5. జియో ట్యాగ్ నెంబర్ లేని చేనేత కళాకారులకు నూతన జియో ట్యాగ్ నెంబరు వచ్చే విధంగా చేయడం.
6. జియో ట్యాగ్ గుర్తింపు ఉన్న ప్రతి చేనేత కళాకారునికీ అధునాతన స్టాండ్ మగ్గం 90% సబ్సిడీతో ఇప్పించడం.
7. చేనేత ముద్ర రుణాలు తీసుకున్న వారందరికీ చేనేత రుణమాఫీ వర్తించే విధంగా కృషి చేయడం.
8. అర్హత కలిగిన పద్మశాలి చేనేత కళాకారులకు పెన్షన్ ఇప్పించడం వంటి తదితర అనేక సంక్షేమ పథకాలను వర్తించేలా పుట్టపాక పద్మశాలి సంఘం కృషి చేస్తుందని పుట్టపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు మరియు కార్యవర్గం తెలియజేశారు.

ఈ యొక్క పాలాభిషేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి భాస్కర్, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షులు శ్రీమతి గజం పుష్పలత, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు తిరందాసు దశరథ, ప్రధాన కార్యదర్శి గూడెల్లి బాలరాజు, ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, కోశాధికారి ఐటిపాముల శంకర్, సహాయ కార్యదర్శి రావిరాల మల్లేష్, చెరుపల్లి అఖిల, కార్యవర్గ సభ్యులు గజం నరసింహ, కోడి శివరాములు, చిలుకూరి రమేష్, గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు, గజం రమేష్, శ్రీమతి గుండు చంద్రకళ, చెరుపల్లి బావనాఋషి, కుకుడాల నరసింహ, గంజి యాదగిరి, సామల శ్రీనివాస్, చెరుపల్లి లక్ష్మయ్య, కేమ మారయ్య, రుద్ర స్వామి, గుర్రం శ్రీను, పానుగంటి ప్రసాద్, పిల్లలమర్రి శ్రీనివాసులు, గజం ఉమా శంకర్, కోడి లింగయ్య, గుర్రం భాస్కర్, గుండు చంద్రశేఖర్, గజం శ్రీనివాసులు, కొలను బుచ్చి రాములు, పులిపాటి వెంకటేశం, సామల హర్షిత్, నారాయణ నారాయణ, ఈపూరి రాములు, మునగాల చంద్రశేఖర రావు, రాపోలు రంగయ్య, పానుగంటి పద్మ, గంజి కమలమ్మ, చిలుకూరి కవిత, సామల సరస్వతి, కొలను సుగుణ, గంజి సువర్ణ, ఈపూరి కమలమ్మ, తదితర పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి


**మోత్కూరు, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న శంషాబాద్ కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బా.జ.పా.మోత్కూరు రూరల్ ఇంచార్జి పోచం సోమయ్య కోరారు.శనివారం నాడు మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో బా.జ.పా. చేపట్టిన గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు గుంటీ సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రేషన్ కార్డు అందిస్తున్న సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వం వాట 37.50 పైసలు పెట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి కూలీలతో తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల వేతనాలను రూ ..300 నుంచి 307 రూ..లకు పెంచిందని తెలిపారు. అనంతరం స్వచ్ఛభారత్ లో భాగంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పరిసరాల ప్రాంతాలలో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బా.జ.పా. ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, నాయిని ఉపేందర్, సూతార వెంకన్న, లెంలల బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు వికాస సమితి పట్టణ కమిటీ సభ్యులుగా రఘువర్ధన్ రావు, అర్ధప్రతాప్ రెడ్డి శ్రీను నియామకం

**మోత్కూరు, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):** సమాచార హక్కు వికాస సమితి మోత్కూరు పట్టణ కమిటీ సభ్యులుగా లింగంపల్లి రఘు వర్ధన్ రావు, అర్ధ ప్రతాప్ రెడ్డి, బుర్ర శ్రీను లను నియమిస్తున్నట్లు ఆ సమితి మోత్కూరు మండల అధ్యక్షులు కలిమెల నర్సయ్య శనివారం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయలలో, ఇతర ప్రాంతాలల్లో ఎక్కడైతే అవినీతి జరిగితే సమాచార చట్టాన్ని ఉపయోగించుకొని ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన స.వి.స.సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా అవినీతి జరిగిన, ఎవరైనా ఇబ్బందులు గురి చేసినట్లయితే తాము అక్కడే ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన మండల అధ్యక్షులు నర్సయ్య కు సమాచార హక్కు వికాస సమితి ఎన్నికైన రఘువర్ధన్ రావు, ప్రతాప్ రెడ్డి శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.





# చేనేత సమస్యలపై మంత్రి నాగేశ్వరరావు సానుకూలం పట్ల హర్షం

**మోత్కూరు, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలోని చేనేత సహాయ కార్మికుల సంక్షేమం కొరకు ప్రస్తుతం త్రిఫ్ట్ ఫండ్ అమలులో ఉన్న ఆర్. డి.వన్ అకౌంట్ లో 600 నుంచి 800 రూపాయలు వరకు పెంచేందుకు కృషి చేయాలని తాము విన్నవించినా వెంటనే తెలంగాణ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమస్యల సానుకూలంగా స్పందించినందుకు తెలంగాణ పద్మశాలి సంఘం.రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వలిగొండ, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు పిఎసిఎస్ పరిధిలోని మొగిలి పాక, జంగారెడ్డిపల్లి, అప్పారెడ్డిపల్లి, గుర్నాథ్ పల్లి, గంగాపురం, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం,



గోపరాజుపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని, నాణ్యమైన వరి ధాన్యాన్ని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అధిక ధరను పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జడిగే బుచ్చయ్య, డైరెక్టర్లు ఆవుల స్వామి, కర్ణ కంటి మల్లేశం, గనేబోయిన నరసింహ, ఎస్ పద్మ, సంగిశెట్టి లక్ష్మమ్మ, చేగూరి మత్స్యగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహారెడ్డి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త బండి రవికుమార్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సీఈవో కృష్ణ, పిఏసిఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


**రామన్నపేట,ఏప్రిల్ 12( వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో శనివారం రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఆముద రమేష్ కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి అమీర్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య ,లవణం రాము, బాలగోని శివ ,ఎండి అజాజ్, జాల అమరేందర్ రెడ్డి, లవణం ఉపేందర్, ఎండి మోసబ్, చెరుకు ఉపేందర్, కుక్కు సాయి గణేష్, శ్రీను ,యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**నారాయణపురం,ఏప్రిల్ 12(వార్తా వేదిక సూర్య):** మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో సర్వేల్ గ్రామానికి చెందిన తెలుకుంట్ల నాగమణి లవకుమార్ గారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 25,000 రూపాయలు చెక్కు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి చెక్కును సర్వేలు కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో



లబ్ధిదారు నికి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వలిగొండ, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని గోకారం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరు అయిన చెక్కులు రధారపు దానయ్యకు 26 వేలు, చర్క కమలమ్మకు 60 వేలు, మెడబోని ధనమ్మకు 60వేలు, ఎంకటిగళ్ళ మణమ్మకు 60లు, మద్దెల ధనంజయ్య కు 60 వేల రూపాయల చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, దానయ్య, నర్సింహా చారి, పాండు, రమేష్, శ్రీకాంత్, సిర్పంగి మీనయ్య, గుండు మహేష్, వెంకటగల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి రథయాత్రని విజయవంతం చేయాలి

**వలిగొండ, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ల రాజ్యసాధనకై ధర్మసామాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మా భూమి రథ యాత్రని విజయవంతం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు ఎర్ర రాకేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో ఈ నెల 14



నుండి 11 జులై 2028 వరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల భూమి పాద యాత్ర పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ నెల 14 న బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భముగా ఆదిలాబాద్ జిల్లా డైట్ కాలేజీలో యాత్ర ప్రారంభం అవుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు పాదయాత్ర ఉంటుందని అన్నారు. ఈ భూమి యాత్ర 39 నెలలపాటు కొనసాగుతూ 11 జులై 2028 న ముగుస్తుందని అన్నారు. ఈ బహిరంగ సభకు ఈ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బందెల రవి మహారాజ్, నాయకులు లింగస్వామి, అనిల్ రాజు, సాయి వరుణ్, ఎల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వే బ్రిడ్జిని సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్**

**రామన్నపేట, ఏప్రిల్ 12(వార్త వేదిక):** రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ వేబ్రిడ్జి ని శనివారం సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్, మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో వే బ్రిడ్జిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్



మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మునిపంపుల మాజీ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య, దుబ్బాక మాజీ సర్పంచ్ గుండాల నరసింహ, నాయకులు రచ్చ రమేష్, క్రిష్టా రెడ్డి, ధనంజయ్, శోభన్, పద్మారెడ్డి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సామేల్



**మోత్కూరు, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):**
ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ఫైల్ ను గవర్నర్ ఆమోదం తెలపడంతో వర్గీకరణ పై సానుకూలంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో ఆయన నివాసంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు సామేల్ మోత్కూరు విలేకరులకు తెలిపారు. గత 3 దశాబ్దాల నుంచి ఎస్సీ వర్గీకరణ ఎన్నో సమస్యల మధ్య నోచుకోలేకపోయిందని...నేడు దళిత బహుజన బాంధవుడు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని అన్నారు.

# విజ్ఞాన్ ప్రవేశపరీక్ష వీశాట్-2025 ఫేజ్-1 ఫలితాలు విడుదల

- విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్
- ఏప్రిల్ 16 నుంచి 20 వరకు కౌన్సిలింగ్ ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
మండలంలోని దేశ్‌ముఖి గ్రామం విజ్ఞాన్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చరల్, ఫార్మా-డీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్-2025 ఫేజ్-1 (విజ్ఞాన్ స్కోలాస్టిక్ యాప్టిట్యూడ్ టెస్ట్)కు ఈ ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా వీశాట్-2025 ఫేజ్-1 ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీశాట్-2025 ఫేజ్-1 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారానే నిర్వహించామన్నారు. ఏపీ, తెలంగాణతోపాటు దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు వీశాట్‌కు హాజరైనట్లు తెలిపారు. 85 శాతానికిపైగా విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం, పరిశోధనల్లో సత్తా చాటుతుండటంలాంటి అరుదైన విజయాంశాల వల్లనే విద్యార్థులు, తల్లిదండ్రులకు తమ యూనివర్సిటీపై ఆదరణ మరింత పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వీశాట్ - 2025 ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ ఫలితాలు, ఎంసెట్ ర్యాంకులు, ఇంటర్మీడియట్ మార్కులను కూడా పరిగణలోనికి తీసుకుంటామని పేర్కొన్నారు. వీశాట్‌లో 1 నుంచి 50 లోపు ర్యాంకులు సాధించిన వారికి 50% స్కాలర్‌షిప్, 51 నుంచి 200లోపు ర్యాంకులు సాధించిన వారికి 25% స్కాలర్‌షిప్, 201 నుంచి 2000లోపు ర్యాంకులు సాధించిన వారికి 10% స్కాలర్‌షిప్‌ను నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తామని వెల్లడించారు. గుంటూరు, హైదరాబాద్ క్యాంపస్ యూనివర్సిటీలో ప్రవేశాల కోసమై ఏప్రిల్ 16 నుంచి 20 వరకు మొదటి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలియజేసారు.

ఇంటర్‌లో 970కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు




50% స్కాలర్‌షిప్, 950 నుంచి 969 మార్కులు సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్స్, 920 నుంచి 949 మార్కులు సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామని తెలియజేసారు.

జేఈఈ మెయిన్స్‌లో 95కి పైగా పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 75% స్కాలర్‌షిప్, 89 నుంచి 94.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 80 నుంచి 88.9% పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్, 70 నుంచి 79.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు.

ఈ నెల 16 నుంచి 20వ తారీఖు వరకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, ఫార్మా-డీ బీఎస్సీ అగ్రికల్చర్ సైన్స్ ప్రవేశాల కౌన్సిలింగ్‌ను ప్రారంభిస్తున్నామని తెలియజేసారు. వీశాట్ ఫేజ్-2 ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 13 నుంచి 30వ తారీఖు వరకు నిర్వహించనున్నామని వెల్లడించారు.

### తొలి పది ర్యాంకులు వీరికే...

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్‌లో తొలి పది ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. వీశాట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్

%https://vignan.ac.in/vsatresult%/ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే విద్యార్థుల సెల్‌ఫోన్లకు ర్యాంకులు వివరాలను పంపిస్తామని తెలియజేసారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు..

1. కే.రవితేజ ( అనంతపురం),
2. నాగేండ్ల సస్వత్ ప్రణయ్ ( నరసరావుపేట),
3. ఆర్.సాయి తేజ ( వరంగల్),
4. కే.మహేష్ ( విశాఖపట్నం),
5. కే. ప్రియతం కార్తీక్ ( విజయవాడ)
6. ఏ. సాయి సంతోష్ రామ్ ( ఏలూరు)
7. కొప్పుల హర్షిల్ ( క్రిష్ణ జిల్లా)
8. ఏ. దేవి శ్రీ చరిత్ ( మార్టూరు)
9. షేక్ సమీర్ బాబు ( గుంటూరు)
10. యూ. డోలామణి సత్య నాగ శంకర్ (రాజోలు, ఈస్ట్‌గోదావరి జిల్లా)

### ప్రపంచస్థాయి వసతులు

విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ విద్యార్థులను ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, టీసీఎస్‌లతో తమకు అంశాల వారీగా ప్రత్యేక అవగాహన ఒప్పందాలు ఉన్నాయన్నారు. అంతర్జాతీయ యూనివర్సిటీలతో పరస్పర ఒప్పందాలు ఉండటం వల్ల తమ విద్యార్థులను అంతర్జాతీయ పోటీకి ధీటుగా తయారు చేస్తున్నామని తెలిపారు. అందుకే తమ విద్యార్థులు అంతర్జాతీయ కంపెనీల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్, డెప్యూటీ రిజిస్ట్రార్, డైరక్టర్ అడ్మిషన్స్ అప్పారి గౌరీశంకర్‌రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**- యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివశంకర్**

**గట్టుప్పల, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):**
అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివశంకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 21న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి లేఖ ఇచ్చామని గుర్తు చేశారు. యూపీఎఫ్ నాయకులు ఎమ్మెల్సీ కవితతో కలిసి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పలు రౌండ్ టేబుల్ సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం ఇప్పటి వరకు విగ్రహ ఏర్పాటుపై స్పందించలేదన్నారు. హైదరాబాద్ లో జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టడంతో పాటు రెండెకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని.. అదే సమయంలో అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ స్థాయిలో పూలే విగ్రహాన్ని సైతం చేయాలన్నారు అప్పటి వరకు ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు, అసెంబ్లీ లో జ్యోతిరావు పూలే విగ్రహాన్నీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ చిత్తశు



ద్ధితో పోరాడుతుంటే పలువురు బిసి నాయకులు ఎమ్మెల్సీ కవిత పై వ్యతిరేక ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు బిసిల హక్కుల పై పోరాడేందుకు ఎమ్మెల్సీ కవిత ముందుంటారని తెలియజేశారు

## మూడు నెలలుగా జీతాలు లేక ఫీల్డ్ అసిస్టెంట్‌ల అవస్థలు

- కుటుంబాలు గడవడం లేదని ఆందోళన
- ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు అక్కెనపల్లి నరేందర్

**రామన్నపేట, ఏప్రిల్ 12(వార్త వేదిక):** జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని రామన్నపేట మండలం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అధికారుల ఆదేశాను ప్రకారం ప్రభుత్వం ఏ టార్గెట్ ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లుగా తాము సమర్థవంతంగా పనిచేస్తున్నామని కానీ మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు ఇయ్యకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని, ఈఎంఐలు చెల్లించలేక పెనాల్టీలు పడుతున్నాయని, పెట్రోల్‌కు డబ్బులు లేక ఫీల్డ్ విజిట్‌కి కాలినడకన వెళ్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలు విడుదల చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం అందుకున్న ఎస్ .ఎన్.చారి.

**విజయవాడలో సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఎన్ వి రమణ చేతుల మీదుగా అవార్డు అందజేత.. .**

**మోత్కూరు.,ఏప్రిల్ 12 ..(వార్త వేదిక సూర్య):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికైన మోత్కూర్‌కి చెందిన సీనియర్ జర్నలిస్టు (ఈనాడు) ఎస్ ఎన్ చారి. ఉగాది పురస్కార అవార్డును అందుకున్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథి,సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ చేతుల మీదుగా అందుకున్నారు. ఉభయ రాష్ట్రాల్లో 34 విభాగాల్లో 100 మంది జర్నలిస్టులు ఎంపిక కాగా సామాజిక బాధ్యత, భద్రత విభాగంలో తొలి అవార్డును ఎస్ .ఎన్ .చారి అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగ నాయకులు,గౌరవ అతిథి ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుత రావ్,ఆబ్ స్టా దర్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అత్తా నిజాం బాబా,ఈదా స్పందన ఫౌండేషన్ చైర్మన్ ఈదా శ్యాముల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..






## 6,9 బూత్‌లలో బా.జ.పా.జెండా ఆవిష్కరణ

**మోత్కూరు: ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య) :**
బా.జ.పా.45 వ, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 6,9 బూత్ లలో బా.జ.పా. నియోజకవర్గ కో..కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు , పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి ఆధ్వర్యంలో 6 వ బూత్ లో అన్నెపు సత్యనారాయణ, 9 వ బూత్ లో మరాఠీ అంజయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భా.జా పా జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, ఎడ్ల రాము, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, ముత్తినేని తిరుమలేశం, జినుకల దశరథ, పురుగుల కృష్ణ, మహిళా నాయకురాలు, మరాఠీ విజయలక్ష్మి, సోమేశ్వరి, మంజుల, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకి స్వాగతం పలికిన శరత్ యాదవ్

**భువనగిరి/వార్తా వేధిక సూర్య:**
భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో శ్రీ ఓలేశ్వర స్వయంభు లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు శ్రీరాం శరత్ యాదవ్ పైళ్ళ శేఖర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అలాగే వారికి స్వామివారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 12/04/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 35,25,556/-**

**శ్రీ స్వామి వారికి 1500 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 75,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,03,750/- |
| కైంకర్యములు | - | 11,103/- |
| సుప్రభాతం. | - | 8,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,24,600/- |
| వ్రతాలు | - | 2,35,200/- |
| వాహన పూజలు | - | 13,800/- |
| VIP దర్శనం | - | 5,10,000/- |
| ప్రచారశాఖ | - | 16,950/- |
| పాతగుట్ట | - | 38,460/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,63,500/- |
| యాదఋషి నిలయం | - | 95,850/- |
| సువర్ణ పుష్పార్చన | - | 75,200/- |
| శివాలయం | - | 10,500/- |
| శాశ్వత పూజలు. | - | 15,000/- |
| పుష్కరణి | - | 2,150/- |
| ప్రసాదవిక్రయం | - | 13,40,450/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 10,104/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 1,75,186/- |
| ఇతరములు | - | Nill |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12(వార్త వేదికసూర్య):** హనుమద్విజయోత్సవ పర్వదిన సందర్భంగా వీటి కాలనీలో ని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా .అర్చకులు స్వామివారి శేషమాలను తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, తదితరులు వెంట ఉన్నారు.

## బీజేపీ పార్టీ గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం..

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
నల్గొండ పట్టణం 41 వ వార్డు శ్రీనివాస కాలనీ, పద్మావతి కాలనీలలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా వార్డులోని భక్తాంజనేయ స్వామి దేవాలయ పరిసరాలను శుభ్రపరచి, అంగన్ వాడి కేంద్రాలను సందర్శించి గర్భిణీ



స్త్రీలకు, పిల్లలకు ఇస్తున్న పౌష్టిక ఆహార వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వారికి ప్రతిరోజు ఇవ్వవలసిన వాటిని సమయానికి అందేలా చూడమని అంగన్ వాడి సిబ్బందికి విజ్ఞప్తి చేయడం జరిగింది.వార్డు లోని రేషన్ షాప్ వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందుతున్న సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వివరాలను వినియోగదారులకు వివరించడం జరిగింది. అనంతరం కాలనీ వాసులను కలుస్తూ వార్డ్ లో ఉన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని అధికారులకు వివరించి పరిష్కారం అయ్యేలా చూస్తామని బీజేపీ పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాపన దివాస్ కన్వీనర్ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, ఫిషరీస్ సెల్ రాష్ట్ర కో- కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మంగిలిపల్లి కిషన్, పబ్బతి యాదయ్య,కానుగు కాటమయ్య, భూత్ అధ్యక్షులు తోగిటి శ్రీనివాసచారి, రాజేశ్,గంగాధరి శ్రీనివాస్, కాంచనపల్లి రాజు, నాగులపాటి గిరి, అనుధీప్ , మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్..1 ఫలితాలలో రాష్ట్రస్థాయి లో రెండవ ర్యాంకు సాధించిన నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన దాది వెంకటరమణ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందించారు. శనివారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. తన తల్లిదండ్రులు రమాదేవి శ్రీనివాసరావుతో కలిసి సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి గ్రూప్



వన్ పరీక్షలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకటరమణ కుటుంబ నేపథ్యం గూర్చి ఈ సందర్భంగా సీఎం అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన వెంకటరమణ ప్రస్తుతం జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోజూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. పట్టుదలతో చదివి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం అభినందనీయమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇటికాల సాత్విక్ రెడ్డి, అఖిల్ రెడ్డి , వాసుదేవ్, సీనియర్ జర్నలిస్టు ఇటికాల రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## దండేపల్లి గ్రామానికి చెందిన పెందోటి శంకర్‌కు 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ మండలం దండంపల్లి గ్రామానికి చెందిన పెందోటి శంకర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగూరి లక్ష్మయ్య అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరబోయిన



పర్వతాలు, కాంపల్లి కృష్ణ, పోలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి.

## రైతులు ఒక పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇక్కడి వాతావరణం, నీటి వసతులు, నూతన పంటల సాగు ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ ను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఫాక్స్ నట్ మఖాన ప్రయోగాత్మక సాగును ప్రారంభించారు.

రైతులు బాగుపడేందుకు ఒకే పంట పై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలని కలెక్టర్ సూచించారు .ఒకే పంటను సాగు చేయడం వల్ల కరువు లేదా తెగులు వంటివి సోకినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా నష్టపోకుండా పంటల మార్పిడి పాటించినట్లయితే ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సాధారణ పంటలు కాకుండా కొత్తరకం పంటలు సాగు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా నుండి 4 వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందాన్ని గత మార్చిలో బీహార్ రాష్ట్రంలోని దర్భంగ మఖాన స్టేషన్ పంపించడం జరిగిందని, ఈ బృందం అక్కడ మఖాన సాగు గురించి విత్తనం మొదలుకొని పంట కోత వరకు అన్ని విషయాలను అధ్యయనం చేసి ఇక్కడి రైతులతో వారి అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలో మఖాన సాగులో భాగంగా ప్రయోగాత్మకంగా కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ముందుగా ఒక ఎకరం విస్తీర్ణంలో మఖాన సాగును చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇందుకు 10 కిలోల విత్తనం వాడడం జరుగుతున్నదని, రెండు ,మూడు నెలల్లో ఈ విత్తనం ఒక ఎకరం క్షేత్రానికి తరలించనున్నట్లు తెలిపారు. పూర్తి సాంకేతికంగా పండించనున్న మఖాన సాగులో భాగంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రం తో పాటు, కట్టంగూర్ రైతు ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో 3 ఎకరాలలో, నకిరేకల్ నియోజకవర్గంలో 2 ఎకరాలు, కొండమల్లేపల్లి లో 4 ఎకరాలలో మఖాన సాగును చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు .అయితే చాలామందికి మఖాన సాగు బీహార్ లాంటి రాష్ట్రంలో మాత్రమే వాతావరణం అనుకూలంగా ఉంటుందని, నల్గొండ జిల్లాలో వాతావరణం అనుకూలంగా ఉంటుందా? లేదా? అనే అపోహలు ఉన్నాయని ,వీటిన్నింటిని పక్కనపెట్టి నూతన పంటల సాగుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా తాము తొలిమెట్టు ఎక్కినట్లుగా భావిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ మఖాన పంటలో భాగంగా 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే మఖాన ప్రాసెసింగ్ యూనిట్ ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. అలాగే కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ సహకారంతో మహిళా బజార్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. నల్గొండ జిల్లా సాధారణ పంటలతో పాటు, వివిధ రకాల కొత్త పంటలను సాగు చేసేందుకు ఇక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ,వాతావరణం తో పాటు, మరిన్ని నీటి పారుదల సౌకర్యాలు రానున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునీకరణను రైతులు



అనుసంధానం చేసుకొని నూతన వంటలు పండించేందుకు కొత్త వంగడాలను పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే వ్యవసాయంలో వస్తున్న నూతన పద్ధతులపై రైతులకి కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం తో పాటు, కొండమల్లపల్లిలో ఉన్న కెవికె క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని , జిల్లా యంత్రాంగం తరఫున ఇకపై క్షేత్రస్థాయిలో సందర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు . ఆర్గానిక్ వ్యవసాయంపై ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నందున ఆర్గానిక్ వ్యవసాయంపై అవకాశాలు, ముఖ్యంగా కూరగాయలు, బత్తాయి,నిమ్మ వంటివి పండించేందుకు తక్కువ ఎరువుల వినియోగం ,ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులను క్షేత్రస్థాయి అధ్యాయానికి పంపిస్తామన్నారు. అలాగే కొండమల్లేపల్లిలో బత్తాయి, నిమ్మ శాస్త్రీయ పరంగా అధిక దిగుబడుల సాధనకు పరిశోధన చేస్తున్నారని, రైతులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప సాగర్ లో ఉన్న వ్యవసాయ పరిశోధన క్షేత్రం దేశంలోఎక్కడా లేనివిధంగా లక్ష తొమ్మిది వేల క్వింటాల్ల నూతన విత్తన ఉత్పత్తిని చేపడుతున్నదని, ఎంతోమంది విద్యార్థులను చదివిస్తున్నదని అన్నారు .రైతులు వరి పైనే కాకుండా ఆరుతడి, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలన్నారు . ఉదాహరణకు జామ పంటతో కిలో 300 రూపాయల వరకు ఆదాయం అర్జించే అవకాశం ఉందని, రైతులు పంటలకు సంబంధించి కొత్త ప్రయోగాలు చేయాలని ,అయితే వారంతకు వారే ప్రయోగాలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని ,ఇందుకు కంప సాగర్, కొండమల్లేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రాల సహకారం తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ ప్రాంతం కాలువల కింద సేద్యం చేస్తున్నారని, రెండో పంటకు కూడా ప్రభుత్వం నీరు ఇస్తున్నదని, అయితే వీటిని ఊరికే ఉపయోగించుకోకుండా వివిధ రకాల కొత్త పంటలను పండించేందుకు రైతులు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు .

అయితే కొత్త పంటలు పండించడం వల్ల వచ్చే దిగుబడిని మార్కెట్ చేసుకునేందుకు రైతుల సందేహాల పరిష్కారంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలతో మాట్లాడి రైతు బజార్లు, ఆర్గానిక్ బజార్లను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ శాసనసభ్యులు,



కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కేంద్రం అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం ,

మహిళల సాధికారత పట్ల మక్కువ చూపుతున్న జిల్లా కలెక్టర్ వ్యవసాయంలో కొత్త పద్ధతులు తేవడంతో పాటు, మఖాన సాగుకు బీహార్ ఉత్తరప్రదేశ్ కు జిల్లా శాస్త్రవేత్తలను పంపించి ఇక్కడ పండించేందుకు చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రాథమికంగా మఖాన సాగును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు వరి పైన ఆధారపడకుండా, బహుళ పంటలు పండించాలని ,మన ప్రాంతం తో పాటు, దేశంలో ఉన్న వివిధ రకాల పంటలను ఆహ్వానించాలని, కొత్త పంటలు, వంగడాలను పండించాలన్నారు. ముఖ్యంగా మఖానాకు సంబంధించి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, 250 గ్రాముల పాకెట్ 300 రూపాయలకు అమ్ముతున్నారని, ఈ మఖాన షుగర్ పేషెంట్లకు బాగా ఉపయోగపడుతుందని, ఆహారపు అలవాట్ల వల్ల షుగర్ ను తగ్గించుకోవచ్చని, ముఖ్యంగా మనం ఆచరించే పద్ధతులు, ఆహారపు అలవాట్ల వల్ల వయసును పెంచుకునే ఆస్కారం మనిషికీ ఉందని, కట్టంగూరు రైతు ఉత్పత్తి కేంద్రం ద్వారా 3 ఎకరాలలో మఖాన సాగుకు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, కంప సాగర్ హెడ్ లింగయ్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పంటలను పరిశీలించారు .అంతేకాక మొక్కలు నాటి, మఖాన సాగు విత్తనాలను వ్యవసాయ క్షేత్రంలో చల్లారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలి

**ఏఐటీయూసీ భవన నిర్మాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జినీ రత్నాకర్ రావు.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జినీ రత్నాకర్ రావు పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ SVR ఫంక్షన్ హాల్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏ ఐ టి యు సి) నల్లగొండ జిల్లా 7 వ మహాసభ లో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు నేడు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని



అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంక్షేమ బోర్డును ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దాని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికుల పై ఉందని అన్నారు.కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిజమైన కార్మికులు లబ్ధి పొందే విధంగా లేబర్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హత లేని వారందరూ కూడా లేబర్ కార్డు లు తీసుకోవడం వల్ల సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు బోగస్ కార్డుల పై సమగ్ర విచారణ జరిపించి వాటిని తొలగించాలని లేబర్ అధికారులను కోరారు. ఈనెల 21 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి ధోటి వెంకన్న, జిల్లా నాయకులు గుండె రవి రేవెల్లి యాదయ్య , కే నాగిరెడ్డి అలమోని మల్లయ్య బెల్లం శివయ్య ఈదరాములు రామలింగయ్య శ్రీను దేవయ్య, లక్ష్మీ నరసయ్య నాగార్జున మనీ, గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు, వీరస్వామి,నరేందర్,వెంకన్న, అంకారావు, బిక్షం మధు, జెల్ల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం..

**సన్నధాన్యానికి కింటాకు 500 రూపాయల బోనస్**

**ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయం**

**మంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని గొల్లగూడ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు అన్నారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గొల్లగూడ ఆధ్వర్యంలో దోమలపల్లి, అన్నేపర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళు కేంద్రాలను మంత్రి ఆదేశాల మేరకు డైరెక్టర్లతో కలిసి ఆయన



ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులకు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.సన్నధాన్యం పండించిన రైతులకు కింటాకు 500 బోనస్ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించడం చాలా అభినందనీయమని అన్నారు. రైతులు సన్న ధాన్యం పండించి ప్రభుత్వానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు దేప వెంకటరెడ్డి,సయ్యద్ హాశం, రుద్రాక్షి వెంకన్న, మందడి వెంకట్ రెడ్డి, చింత ఎల్లయ్య,దోటి అంజయ్య,సెక్రటరీ అనంత రెడ్డి, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది

- **నల్లగొండ వన్ టౌన్ పట్టణ పరిధిలో ఏర్పాటు మరియు రిపేర్ చేసిన 30 సీసీ కెమెరాలను ప్రారంభించిన నల్గొండ డిఎస్పి కే శివరాం రెడ్డి.**
- **ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**
- **నల్లగొండ డిఎస్పి కె శివరాం రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బ్రహ్మంగారి గుట్ట వద్ద ఏర్పాటు చేసుకున్న (05) సిసిటివి కెమెరాలను నల్గొండ డిఎస్పి కే. శివరామిరెడ్డి శనివారం ప్రారంభించారు. అదేవిధంగా, నల్గొండ పట్టణంలోని పాత బస్తీ, ప్రకాశం బజార్లో గతంలో ఏర్పాటు చేసుకుని పాడైన 25 కెమెరాలను కాలనీ పెద్దలు మరియు దాతల సహకారంతో బాగు





చేయించి, ఉపయోగంలోకి తెచ్చుకొని వాటిని నల్గొండ డిఎస్పి శివరామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా నల్గొండ డిఎస్పి కే. శివరామిరెడ్డి మాట్లాడుతూ, నేటి సమాజంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యం ఎంతో ఉందని, ప్రతి ఒక్కరు వాటి ప్రాధాన్యత తెలుసుకొని తమ తమ కాలనీలలో మరియు ఇంటి ముందు భాగంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాలను పసిగట్టడంలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యత ఎంతో ఉందని గుర్తించాలని సూచించారు. పట్టణంలోని చాలా కాలనీలలో సీసీ కెమెరాల నిఘా కరువైందని, కాలనీలోని ప్రజలు, కాలనీ కమిటీ సభ్యులు, అధికారులు, రాజకీయ నాయకులు అందరూ మీటింగ్లు ఏర్పాటు చేసుకొని, సొంతంగా గాని, దాతలు సహాయంతో గాని, కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని వాటిని పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసి తమ కాలనీలను నేర రహిత కాలనీలుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి, నల్గొండ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, నల్గొండ వన్ టౌన్ ఎస్ఐలు శంకర్, జే సైదులు, కాలనీల పెద్దలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫాల్మండి, బౌద్ధనగర్, అంబర్ పేట పాలు ప్రాంతాల్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క హనుమాన్ ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ శ్రీకాంత్, డాక్టర్ హేమ సామల, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిగూడ హనుమాన్ ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
హనుమాన్ జయంతి పర్వదిన పురస్కరించుకొని సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ హనుమాన్ ఆలయంలో పలు ప్రాంతాల్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క హనుమాన్



ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ ముదిరాజ్, ప్రసాద్, హరి, ప్రవీణ్ గౌడ్, శ్రావణ్, శ్రావణ్ యాదవ్, చింటూ యాదవ్, సాయినాథ్ యాదవ్, విక్రం యాదవ్, విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, రవి, ఎన్.గణేష్, తదితరులు పాల్గొన్నారు

## దత్తప్పగూడెంలో భా.జ.పా జెండా ఆవిష్కరణ

**మోత్కూరు, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దత్తప్ప గూడెం గ్రామంలో బాజాప ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బి.జె.వై.ఎం. నాయకులు సూతరపు వెంకన్న, నాయిని ఉపేందర్ లు బా.జ.పా.జెండా ఎగుర



వేశారు. ఈ కార్యక్రమంలో భా.జ.పా రూరల్ ఇంచార్జి పోచం సోమయ్య, మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మండల నాయకులు గుంటి సతీష్, కంచర్ల మంజుల సోమిరెడ్డి, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు కొంపెల్లి గణేష్,, గుణగంటి జలంధర్, లేల్లల బాల నర్సయ్య ,కందికట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో 50 ప్లాస్టిక్ చైర్స్ అందజేత

**భువనగిరి/వార్తా వేధిక సూర్య:**
రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో భువనగిరి మండలం, మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్(బాలురు) కీ రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో రూ. 25,000 విలువ గల 50 ప్లాస్టిక్ చైర్స్ ని స్కూల్ గ్రంథాలయానికి క్లబ్ అధ్యక్షులు ఎండి అనీఫ్ మేమన్, మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, క్లబ్ డైరెక్టర్ కపిల్ యాదగిరిలు అందజేశారు. సోదర క్లబ్ రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో గ్రంథాలయానికి కాంపిటీటివ్ బుక్స్‌కీ జతగా విద్యా ర్థులు కూర్చుని చదవడానికి కుర్చీలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా సామాజిక స్పృహతో ఇంత మంచి కార్యక్రమమును చేపట్టినందుకు ధన్యవాద ములు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.








# ఘనంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

**చౌటుప్పల్ ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు అంజనేయ స్వామిని ప్రత్యేక వారంపై అలంకరించి దేవాలయం నుండి మార్కొండయ్య పురవీధుల గుండా సీతారామచంద్రస్వామి దేవాలయం వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు మహిళా భక్తులు శ్రీ భవనాలు కేతన్ బృందం సభ్యులు ప్రత్యేక సంకీర్తనలతో ర్యాలీ తీశారు ఈ ర్యాలీని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆటపాటలతో కనువిందు చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు ఉబ్బు ఆంజనేయులు కార్యదర్శి పోలోజు శ్రీనివాసాచారి దేవి కేబుల్ కోశాధికారి పోలోజు శ్రీనివాస చారి సూర్య, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, గోశిక బిక్షపతి, ముత్యాల భూపాల్ రెడ్డి, దీప రాజు, సభ్యులు కె. కలకుంట్ల ఎక్కలాదేవి శివకుమార్, ఎన్నం బాలరాజు, సుంకి రవి, జనార్ధన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







### చౌటుప్పల్‌లో శ్రీ పాటిమీది ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో

# ఘనంగా హనుమాన్ జయంతి విజయోత్సవ ర్యాలీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటపల్లి రోడ్‌లో ఉన్న శ్రీ పాటిమీది ఆంజనేయస్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు
అనంతరం ఆంజనేయ స్వామి నీ ప్రత్యేక వాహనంపై అలంకరించి తంగేడి పల్లి రోడ్డు నుండి స్థానిక బస్టాండ్ వరకు జాతీయ రహదారిపై హనుమాన్ విజయోత్సవరాలిని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆంజనేయ స్వామిని ప్రత్యేక వానం పై అలంకరించి పురవీధుల గుండ్ల వెళుతుంటే ప్రజలు భక్తులు



ఎంతో ఆనందంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎంతోమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంద గళ్ళ నాగరాజ్ గౌడ్, కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ మరియు బత్తుల విప్లవ గౌడ్ ముగుదాల రమేష్ గౌడ్ రామాలయం కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి ఊరు మల్లేష్ గౌడ్ ప్రస్తుతం గంగారాములు కంచరకుంట రామ్ రెడ్డి పాశం సంజయ్ బాబు రామ్ శెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం

### - ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం

**తుర్కపల్లి,ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీర్మాలాపూర్ మరియు విరారెడ్డి పల్లి, NG బండల్ గ్రామంలో నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు అంబేద్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం



అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్,మోహన్ బాబు,సీనియర్ నాయకులు ఎలుగాల వెంకటేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డోంకేనా వెంకటేష్,బీసీ సెల్ రామగోని వెంకటేష్,ఎస్సీ సెల్ రఘు, మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్ మహిళా కార్యదర్శి సరిత, సుమలత,



సర్వర్ణ,పోచమ గ్రామ శాఖ అధ్యక్షుడు నారం రెడ్డి,కనకరాజు,యూత్ అధ్యక్షులు రమేష్,మండల నాయకులు సముద్రల వెంకటేష్,మన్నే మహేష్, కరుణాకర్ రెడ్డి,బెతల సాయి,హేమంత్,వేమా రాజు,బెతల శివ,ఓర్ల నర్సిమా రెడ్డి,వీరయ్య,ఉట్ల శంకర్,మల్లయ్య, దాసు,కృష్ణ, లింగం,శ్రీనివాస్,అనిల్,శేఖర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరులో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**మోత్కూరు ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):**
హనుమాన్ జయంతి సందర్భంగా మోత్కూరు పట్టణంలో హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుండి స్వామి వారి ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో ఆడుతూ పాడుతూ అంబేద్కర్ , పాత బస్టాండ్, శ్రీకాంత్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులు బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, బొడ్డుపల్లికళ్యాణ్ చక్రవర్తి, గుండు శ్రీను నేత, పాలోజు శేఖరా చారి, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,, కోమటి జనార్ధన్, సజ్జనం మనోహర్, దంతూరి కృష్ణ ,పోచం హరిప్రసాద్, ,ఎడ్ల రాము, బద్దం నాగార్జున రెడ్డి,, మందుల సురేష్, గడ్డం నర్సింహ్మా, గుండు ప్రసాద్, ,పోచం కన్నయ్య,, జిల్లా రవి, ,అన్నెపు నర్సింహ్మా, లక్ష్మి, సోమనసమ్మ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ గావ్ చలో అభియాన్ కార్యక్రమం

**యాదగిరిగుట్ట/వార్తా వేధిక సూర్య:**
బీజేపీ గావ్ చలో అభియాన్ కార్యక్రమం యాదగిరిగుట్ట మండలం లోని గౌరాయిపల్లి,సైదాపురం,మైలర్ గూడెం,కమటం గూడెం, కాచరం,తల్లగూడెం, గ్రామల లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ మండల అధ్యక్షురాలు గుంటిపల్లి,మహేశ్వరి సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ , మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కాదురి ప్రమోద్ ,నల్ల పోశేట్టి ,బరిగే యాకూబ్ ,భోగ ఉదయ్ కుమార్, కామటం పండు, మండల నాయకులు శారాజి లక్ష్మయ్య, ఏలూరి సత్యనారాయణ ,గుండా నరసింహ, డాక్టర్ నవీన్, కనక లక్ష్మి ,విజయ సాయి, మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బాలాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ఆ హనుమాన్ కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శనివారం హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శ్రీ బాలాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని అలంకరణ చంద్రం భజన కార్యక్రమం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా భక్త సమాజం సభ్యులు ఏర్పాట్లలో ప్రత్యేకంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కౌన్సిలర్ ఉషారాణి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు బాలాంజనేయ భక్త సమాజం సభ్యులు చేపట్టిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని సమాజం సభ్యులను అభినందించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలి: సిపిఎం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరానికి అనుగుణంగా గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి చేశారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ బి సి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు కావడానికి అవసరమైన గన్ని బ్యాగులు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పాత బ్యాగులు రావడంతో వరి ధాన్యం ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు. వచ్చిన వెంట వెంటనే కాంటాలు వేసి మిల్లులకు పంపించాలని వాహనాలు సరిపడా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన మంచినీళ్లు సరఫరా చేయాలని, ధాన్యం తీసుకున్న వెంటనే రైతులకు డబ్బులు అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, సలివొజు సైదాచారి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, సభ్యులు దండెంపల్లి యాదయ్య మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు గ్రామం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చింతపల్లి,ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండల కేంద్రము పరిధిలో ఉన్న వింజమూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నిమ్మ చంద్రయ్య ప్రధాన కార్యదర్శిగా పోలే చిన్న కోశాధికారిగా ఆరెకంటి మురళి మాదిగ సహాయ కార్యదర్శిగా గార్లపాటి రవిచంద్ర ఇరిగి కోటేష్ అరెకంటి పృథ్వీరాజ్ ఉపాధ్యక్షులుగా ఆరెకంటి కోటేష్ ఏర్పుల సంజీవ ఏర్పుల



వీరేష్ వీరిని నూతన కమిటీగా ఎన్నుకోబడడం జరిగింది అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ పోలే యాదయ్య ఆరెకంటి జంగయ్య ఆరెకంటి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు ఆరెకంటి మైసయ్య మాజీ ప్రధాన కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ గార్ల ఆధ్వర్యంలో, నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో వింజమూర్ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పోలే యాదయ్య ఆరెకంటి జంగయ్య ఆరెకంటి రామకృష్ణ ఏర్పుల డావలయ్య ఇరిగి శేఖర్ ఏర్పుల జంగయ్య ఆరెకంటి డావలయ్య ఆరెకంటి విజయ్ కుమార్ ఆరెకంటి సాయి భగత్ ఏర్పుల రాజేందర్ ఏర్పుల పెద్ద రాములు నిమ్మ శంకరయ్య ఆరెకంటిలాలయ్య నిమ్మ కేతేశ్వర్ ఏర్పుల మైబు ఏర్పుల డావలయ్యా తదితరులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు

## చదువే మనిషికి మూలాధారం..

**చదువుతోటే సమస్యలు దూరం...**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12.( వార్త వేదిక సూర్య):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నల్గొండ రీజినల్ సెంటర్ మరియు లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ అంతటి శ్రీనివాస్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఘనంగా ఉత్సవాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నర్సింగ్ కోటయ్య గారు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ మహాశయుడు చదువు ఒక్కటే సాధికారతకు మూలమని సమస్త అవకాశాల్లో వేటినైనా వదులుకోవచ్చు గాని, చదువును మాత్రం వదులుకోవద్దని ఆ మహనీయుడు చెప్పిన మాటను తానే ఆచరించి నిరూపించుకొని మనందరి సాధికారత కోసం ఆదర్శప్రాయుడిగా స్ఫూర్తిగా నిలిచారన్నారు.

ఈ కార్యక్రమంలో వక్తృత్వ పోటీలో పాల్గొన్న విజేతలకు బొజ్జ అనిల్ కుమార్ చేతుల మీదుగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, పాషా బాలాజీ, లింగస్వామి, శంకర్, అంబేద్కర్ స్టడీ సెంటర్ కౌన్సిలర్స్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## ఇంద్రనగర్ ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం, మజ్జిగ, అంబలి ఏర్పాటు

**- పాల్గొన్న బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
ప్రజల సౌకర్యార్థం మజ్జిగ, అంబలి, చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామానికి చెందిన



ఇంద్రనగర్ కాలనీలో చలివేంద్రం,మజ్జిగ,అంబలి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,
ఈ అవకావాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సంరక్షణ పొందాలన్నారు.
ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పూర్ణం నర్సింగరావు ముదిరాజ్, దేవి, సువర్ణ, సుగుణ, అరుణ, రమాదేవి, హేమలత, సంతోషి, ప్రీతి, మీనాక్షి, కరుణ, భాగ్య, జ్యోతి, బాలమ్మ, లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు, శ్రీజ, సందీప్, లక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## “గావ్ చలో - బస్తీ చలో అభియాన్

**చండూరు, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
కార్యక్రమంలో భాగంగా ఈరోజు మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలం బోడంగిపర్తిగ్రామంలో ప్రజలతో మమేకమయ్యి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛభారత్ చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని మరియు రేషన్ షాపును స్థానిక పార్టీ నాయకులతో కలిసి సందర్శించిడం జరిగింది. ఈ సందర్భంగా BJYM రాష్ట్ర నాయకులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో గత 10 రోజుల నుండి పిల్లలకు కోడి గుడ్ల సరఫరా చేయడం లేదని సంబంధిత అధికారులకు ఫోన్ లో ఫిర్యాదు చేసి వెంటనే సరఫరా చేయాలనీ కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న రేషన్ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోళ్ళు తినే బియ్యం పేదోళ్లు తింటున్నారని వారు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. కరోనా సమయం నుంచి గడిచిన 5 సంవత్సరాలుగా కేంద్రం దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీ చేయడం వలన బడుగు, బలహీన,దళిత,గిరిజన, మైనారిటీ పేదలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. పదేళ్ల మోడీ పాలనా,సంక్షేమ పథకాల్ని గ్రామంలోని ప్రజలకు వివరించడమైనది. శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు

ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని,కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనీ,ఏడాది కాలం గడిచిపోయినా అమలు చేయలేదని తక్షణమే వాటిని అమలు చేయాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులతో నియోజకవర్గం వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు



చేయకపోవడం సిగ్గు చేటన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ అధ్యక్షులు కట్కూరి రామ లింగయ్య, సరికొండ సైదులు, బిజెపి మండల నాయకులు శ్రీ బరిగెల లింగస్వామి, సిరికొండ పెద్ద సైదులు, గ్రామ బిజెపి నాయకులు వరికుప్పల మహేష్ ,సాగర్ల యాదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## దున్నేవాడికి భూమి చెందిన నాడే కామ్రేడ్ నాగయ్యకు నిజమైన నివాళి

**- ఘనంగా 9వ వర్ధంతి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
దున్నేవాడికి భూమి చెందాలని నిరంతరం పోరాటాలు నిర్వహించిన సిపిఎం నల్గొండ డివిజన్ నాయకులు అమరజీవి కామ్రేడ్ వేముల నాగయ్య 9వ వర్ధంతి శనివారం సుందరయ్య భవన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కనగల్లు మండల కేంద్రంలో నిరుపేద కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుండే ఎర్రజెండా చేతబట్టి పాలేరుల సంఘం పెట్టి జీతాల పెంపు కోసం పోరాడిన నాయకుడని కొనియాడారు. కనగల్లు మండలంలో పేదలకు ఇండ్ల కోసం భూమి లేని నిరుపేదలకు బంజరాయి భూములను పట్టాలు చేయించినారు అని అన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పెంపు కోసం గ్రామ గ్రామం తిరుగుతూ నిరుపేదల కుటుంబాలలో నిరంతరం కృషి చేసినాడు అని కొనియాడారు. ఆయన కోరుకున్న దోపిడి లేని సమసమాజ నిర్మాణం కోసం నేటి యువత ఆయన స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు



.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం మాట్లాడుతూ కనగల్లు మండలం లో పేదల హక్కుల కోసం పోరాడిన నాయకుడని ఆయన డివైఎఫ్ఐ నాయకుడిగా వ్యవసాయ కార్మిక సంఘం కలుగీత కార్మిక సంఘాలలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నల్గొండ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయ నర్సిరెడ్డి,, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల ధనంజయ గౌడ్, సిపిఎం మండల పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండేపల్లి సరోజ, పోలే సత్యనారాయణ ,, రవీందర్, గాదె నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,,నర్సింగ్ హర్షవర్ధన్ గౌడ్ ,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి:సిపిఐ(ఎం)

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు, ఏప్రిల్ 12(వార్త వేదిక సూర్య):**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ఆలస్యమైతుందని రైతులు ఇబ్బంది పడుతున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు.
శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చండూరు మండల పరిధిలోని అంగడిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ కు ఇప్పటివరకు దాదాపు 46 మంది రైతుల నుండి8000 క్వింటాలు వచ్చాయని, గోనే సంచులు ఇంతవరకు రాలేదని ఆయన అన్నారు. ఇంకా ధాన్యం రావాల్సి ఉందని కొనుగోలు చేయడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని, దీనివలన కాంట వేసే సమయంలో రైతులకు నష్టం జరుగుతుందని, ప్రభుత్వం కొత్త గోనెసంచులు ఇవ్వాలని



రైతులు కోరుతున్నారని ఆయన అన్నారు. తడిచిన ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. దీనితో పాటు రైతుకు మద్దతు ధర ఇచ్చి సన్న వడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్ల కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని, గతంలో బోనస్ జమకాని రైతులకు బోనస్ ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చినదాన్యం అకాల వర్షాల వలన తడిసి రంగు మారిన ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కింద ఎకరానికి 30వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండలు బాగా ఉన్నందున అక్కడికి వచ్చే రైతులకు, హమాలీ కార్మికులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు కూర్చోవడానికి టెంట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, బెల్లం స్వామి, ఎఫ్ఎసిఎస్ సీఈవో అమరేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవి, సిబ్బంది రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

**రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
అంబేడ్కర్ జయంతి ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం కోరారు. శనివారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14న అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రముఖులు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,కోశాధికారి మంగళారం శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకుడు శ్రీ వనం నర్సింహా మాదిగ,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, పలుగుచెరువు మహేష్, పంభాల



రాజు,పచ్చ నర్సింగ్ రావు,మంత్రి చంద్ర శేకర్, పోయిల మోహన్ రావు, పత్యార నర్సింహా,గోల్కొండ లేవి రాజ్,మన్య శేఖర్,ఆవుల సుధీర్,సంజీవ,వందనం,జాన్ పాల్,వీర్లపల్లి నవీన్,రగడం పల్లి శ్రావణ్,పెండ్యాల జంగయ్య,శ్రీశైలం,ఎడ్లకాడి చంద్ర శేకర్,బర్ల సుమన్, పలుగుచెరువు మహేందర్, నాగులపల్లి వెంకటేష్,ఆరింట్ల విశాల్,అనిల్, సాయికృష్ణ,కె. రాజు తదితరులు పాల్గొన్నారు.





## ధైవభక్తి ఉన్నవారికే ఆలయ కమిటీలో స్థానం

**మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో లక్ష్మారెడ్డి**

ద

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):**
ధైవభక్తి, దేవుడి పట్ల నమ్మకం ఉన్న వారికే ఆలయ కమిటీలో స్థానం కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఆర్కేపురం డివిజన్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా కేఎల్ఆర్, పాల్గొన్నారు.
ఈసందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు కావాలన్న ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, సిద్ధంగా ఉన్నారని చెప్పారు.
నూతన పాలకవర్గ ఛైర్మన్ తాలటి. రమేష్ నేత సహా 13మంది సభ్యులు కలిసి కట్టుగా గుడి అభివృద్ధికి కృషి చేయాలని కిచ్చెన్న కోరారు. ఆర్కేపురం డివిజన్ లోని కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేఎల్ఆర్ సహా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.
అంతకు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు లక్ష్మారెడ్డి.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత, మధుసూదన్ రావు, ధన్ రాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**